# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 17
అక్టోబర్ 2024 , పేజీలు 06


## సాంకేతిక రంగం అభివృద్ధికి ప్రోత్సాహం

**- రాష్ట్ర మంత్రి సీతక్క**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

సాంకేతిక రంగం అభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. బీహెచ్ఈఎల్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంచార సైన్స్ ల్యాబ్ బస్సు ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో పాటు ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న వేల మరింత అభివృద్ధి కోసం అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. రోజురోజుకు నూతనంగా వెలుగులోకి వస్తున్న టెక్నాలజీని విద్యార్థులు సరైన విధంగా








ఉపయోగించుకోవాలన్నారు. సంచార సైన్స్ ల్యాబ్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాకు రెగ్యులర్ విద్యాధికారిని నియమించాలని, విద్యార్థులకు అల్పాహార పథకాన్ని తిరిగి ప్రారంభించాలని కోరగాఆదిశగా వెంటనే చర్యలు తీసుకుంటానని, జిల్లాకు పూర్తిస్థాయి విద్యాధికారి నియామకం వెంటనే చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



### పత్తి కొనుగోళ్లకు

## పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



4 లో





## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు





**రాష్ట్ర మంత్రి సీతక్క**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**


రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పునరుద్ఘాటించారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆమెకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శు క్ల ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి లు జిల్లా కేంద్రంలోని అటవీశాఖ గెస్ట్ హౌస్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం గుండి గ్రామంలో పదో తరగతి వరకు ఉన్నతీకరించిన పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల ఉన్నతీకరణతో గ్రామీణ ప్రాంతంలో విద్య అభివృద్ధి చెందుతుందన్నారు గుండి గ్రామానికి మధ్యలో అడ్డుగా ఉన్న పెద్దవాగుపై వంతెన సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. గుండి గ్రామం నుండి కనరగాం రహదారి కూడా పూర్తి చేస్తామన్నారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు లేని చోట అవసరమైన రహదారులు నిర్మిస్తామన్నారు. ఇదే సందర్భంలో గ్రామ మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లుల కోసం అడగగా మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం తిరిగి వచ్చేటప్పుడు వాగులో నడుచుకుంటూ రావడంతో నాయకులు ఆమెను అనుసరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మాతా-శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, 16అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో మాతా-శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హారీశ్రష్, ఐ.ఎం.ఎ. జిల్లా అధ్యక్షులు డా. రమణ, ఫాక్సీ జిల్లా అధ్యక్షురాలు డా? స్వరూపలతో కలిసి ప్రోగ్రాం అధికారులతో జిల్లాలో మాతా-శిశు మరణాల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా-శిశు మరణాల రేటు పూర్తిగా నియంత్రించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలు నమోదు చేసుకొని వైద్య పరీక్షలు, మందులు పొందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భస్థ సమయంలో మహిళలలో ఏర్పడే ఊబకాయం, రక్తపోటు ఇతర వ్యాధులను నియంత్రించేందుకు ప్రతి రోజు చేయవలసిన వ్యాయామం, యోగాసనాలతో పాటు తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అత్యవసర సమయాలలో గర్భిణులకు 2డి ఇకో చేసేందుకు అవసరమైన సాంకేతిక సిబ్బందిని నియమించుకోవాలని, తక్కువ బరువుతో జన్మించిన చిన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పిల్లలకు 100 శాతం వాక్సినేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. అనిత, డా.కృపాబాయి, డా. సుధాకర్ నాయక్, జిల్లా సంక్షేమాధికారి స్వరూపారాణి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్ డా.కృష్ణవేణి, డి.పి.ఓ.ప్రశాంతి, వైద్యాధికారులు, సి.హెచ్.ఓ.వెంకటేశ్వర్లు, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత శిఖరాలకు - వరంగల్ ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి

**జన్నారం, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు సాగాలని వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం జన్నారం మండలం కలమడుగు ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి పలు తరగతి గదులను సందర్శించి



పదవ తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి గా మాట్లాడారు. వచ్చే పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించడానికి దృష్టి సారించాలని ఉపాధ్యాయులు సైతం దత్తత తీసుకొని విద్యార్థులకు బోధించాలన్నారు. ఎస్ ఎం ఎస్ లో గత సంవత్సరంలో జరిగిన కలమడుగు పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలువడానికి కారణమైన హెచ్ఎం కట్ట రాజమౌళిని అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరిన వారిని అభినందించారు. ఆయన వెంట ఎంఈఓ విజయ్ కుమార్, రమేష్, రాజేందర్, ప్రవీణ్ కుమార్, జ్యోష్ణ దేవి, కవిత, బాబురావు, తదితరులు ఉన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కార్యవర్గం ఎన్నిక

**జన్నారం, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కార్యవర్గాన్ని కస్తూరి ప్రభాకర్, వడ్డేపల్లి రాజమౌళి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దుమాల్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పారపు శేఖర్, కోశాధికారిగా తోట చంద్రశేఖర్,



ఉపాధ్యక్షులుగా వసంత్, ఉప కార్యదర్శులుగా జూల మహేష్, కస్తూరి సాయి, ప్రచార కార్యదర్శులుగా పవన్ చారి, వినోద్, సలహాదారులుగా అంజన్న, వేణులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు.

## తలమడుగులో బిజెపి సభ్యత్వం

**తలమడుగు అక్టోబర్ 16 సూర్య మేజర్ న్యూస్:**

ధర్మం వైపు నిలబడే పార్టీ బిజెపి పార్టీని బిజెపి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం అన్నారు.తలమడుగు మండలంలో బిజెపి సభ్యత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదిలాబాద్ బిజెపి పార్టీ అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం హాజరైనారు వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు బోనగిరి స్వామి బీజేవైఎం అధ్యక్షులు దాతాజీ కిరణ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రవి ప్రధాన కార్యదర్శి ముత్యాల దేవన్న ఉపాధ్యక్షులు నక్కదనంజయ్ మనోహర్ రెడ్డి ప్రేమేందర్ రెడ్డి మహేందర్ యాదవ్ బోండ్ల వెంకటస్వామి నాగార్జున రెడ్డి శశికాంత్ యాదవ్ గణేష్ పాటిల్ రామ్ రెడ్డి రవీందర్ రెడ్డి సాయి కుంట శ్రీకాంత్ రవి వీరితోపాటు ముఖ్య కార్యకర్తలు హాజరైనారు.



# ఎమ్మార్పీఎస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**బోథ్, అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో మాల సంఘ నాయకులు మాట్లాడుతు, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పై ఎమ్మార్పీఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,వివేక్ వెంకటస్వామి మాల జాతి ముద్దుబిడ్డ వారు వారి మాల జాతి ఆత్మీయ సమ్మేళనానికి వచ్చి మాలల ఐక్యతకు పిలుపునిచ్చారు.వర్గీకరణ చేసే విషయంలో మా మాలల జనాభా సంఖ్య తక్కువ చేసి చూపకుండా ఖచ్చితమైన లెక్కలు తేల్చిన తర్వాత ముందుకెళ్లాలని డిమాండ్ చేశారు.గడ్డం వివేక్ వెంకటస్వామిని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమనడానికి మీకు ఎలాంటి హక్కు లేదు. కావున ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనపై చేసిన వాక్యాలు మా జాతిని అవమానపరిచినట్లుగా మేము భావిస్తూ ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మేము ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నది ఏమనగా మా మాలల తాజా జనాభా లెక్కలు 2024 ప్రకారం తేల్చిన తర్వాత వర్గీకరణ న్యాయంగా



శాస్త్రీయంగా చేయాలని రాజ్యాంగబద్ధంగా చేసినచో మాకెలాంటి అభ్యంతరం లేదు అని బోథ్ మండల మాల సంక్షేమ సంఘం నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్క రాజు, జాయింట్ సెక్రటరీ మునేశ్వర్ సోమన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి ఊశన్న లు పాల్గొన్నారు.

## సాయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నేరడిగొండఅక్టోబర్16 సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి అన్యాయం జరగకుండా సోయా కొనుగోలు పకడ్బందీగా అమలు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో



సాయా కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ముందుగా రైతులను శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళారుల వద్ద అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూ.4892 ప్రకటించిందని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల కొరకు అధికారులు నీళ్ల భోజనం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిషోర్ మార్కుఫెడ్ ఆఫీసర్లతో పాటు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు.

**వాంకిడి అక్టోబర్ 16.సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని సర్కెపల్లి గ్రామానికి వెళ్లే రహదారి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో అటువైపు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గత మూడేళ్ల క్రితం కమన గ్రామంలో నుంచి సర్కేపల్లి వరకు బీటీ రోడ్డు మంజూరు అయినప్పటికీ అటవీ అనుమతులు లేని కారణంగా 2 కిలోమీటర్ల మేర పనులు నిలిపివేశారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు రహదారి మరి అధ్వానంగా మారడంతో ద్విచక్ర వాహనాలు సైతం నడవలేని పరిస్థితి ఏర్పడింది. పాకిడి గూడ గ్రామ సమీపంలో గల ఒరేయ్ వద్ద పరిస్థితి మరి అధ్వానంగా ఉండడంతో అటువైపు ఉన్న వివిధ రకాల ప్రజలు తలో కొంత డబ్బులు జమ చేసుకుని మరుమ్మతులు చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని వేడుకుంటున్నారు.



## సి.పి.ఎస్ వ్యవస్థను రద్దుచేయాలి

### -టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీహరి

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్ :**

టీఎన్జీవో భవన్ నాంపల్లి హైదరాబాద్ లోని కేంద్ర సంఘం కార్యాలయంలో టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ని, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ని టీఎన్జీవో



మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగ సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీహరి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ఉద్యోగుల సమస్యలసాధన పైన చర్చించారు.సి.పి.ఎస్ వ్యవస్థను రద్దుచేసి పాత పెన్షన్ వ్యవస్థను వో. పి.ఎస్ అమలు చేయాలని,317 జి ఓ బాధితుల సమస్యలు పరిష్కరించాలని, పిఆర్సి అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న డిఏ లను వెంటనే ఇవ్వాలని, ఉద్యోగుల ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం చేయాలని కోరారు.

# మిస్సింగ్ కేసు నమోదు

**తలమడుగు అక్టోబర్ 16 సూర్య మేజర్ న్యూస్:**



మండల కేంద్రానికి చెందిన ఠాకూర్ కిష్టన్న 47 అనే వ్యక్తి గత 20 రోజుల నుంచి కనబడుటలేదని కుటుంబ సభ్యులు తలబడుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తలమడుగు గ్రామానికి చెందిన ఠాకూర్ కిష్టన్న గత 20 రోజుల నుంచి కనబడుట లేదన్నారు ఒక 20 రోజుల క్రితం ఊరుకు వెళ్తానని వెళ్లి ఇప్పటివరకు రాలేదన్నారు ఈ విషయమై కుటుంబ సభ్యులతో . బంధువులతో సంప్రదించడం జరిగిందన్నారు కాగా తమ్ముడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజమ్మ తెలిపారు ఎవరికైనా ఆచూకీ కనబడితే . కుటుంబ సభ్యులను గాని. తలమడుగు పోలీస్ స్టేషన్ లో గాని సమాచారం అందించాలని తెలిపారు.

# తిర్యానిలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం



అంబలి కాస్తున్న గిరిజన మహిళ



**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచంలోని పేదలందరికీ ఆహారం అందాలని యక్షి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షురాలు కమల అన్నారు.బుధవారం రోజున తిర్యాని మండలంలోని గడలపల్లి, గ్రామపంచాయతీలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని, ఘనంగా నిర్వహించారు. జై జంగుబాయి మహిళా సంఘం ఆధ్వర్యంలో గిరిజన వంటకాలను వండిచ్చి అతిథులకు వడ్డించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రాచీన సంస్కృతి గ్రామాల్లోని జీవితాలను చిన్న భిన్నం చేసిందని తెలిపారు. అందుకు అనుగుణంగానే గ్రామాల్లో ఆహారపు అలవాటులో మార్పు వచ్చి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు.స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షురాలు కమల మాట్లాడుతూ ప్రపంచంలోని పేదలందరికీ ఆహారం అందాలనే ముఖ్య ఉద్దేశంతో యక్షి స్వచ్ఛంద సేవ పని చేస్తుందని తెలిపారు.తమ గ్రూపు సభ్యులతో ప్రతి సంవత్సరం మండలంలో ఏదో ఒక గ్రామున ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. గ్రామాలలోని రైతులంతా చిరుధాన్యాలను పండించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడలపల్లి మాజీ సర్పంచ్ గుణావంత్ రావు, మాజీ సర్పంచ్ రాధాబాయి, జిల్లా రయి సెంటర్ మేడి కుర్సెంగ మోతిరాం, రాజ్ గోండు సేవా సంఘం సభ్యులు మడావి నర్సింగ్ రావు, రిటైర్డ్ టీచర్ తాను, ఉప సర్పంచ్ కట్టి, గ్రామ పటేళు యక్షి స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సిద్ధ ఆహారాలపై దృష్టి సారించాలి

**ఉట్నూర్ ,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్ :**



ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలో చాలామంది ఆహార సమస్యతో బాధపడుతున్నారని ప్రతి ఒక్కరూ ప్రకృతి సిద్ధ ఆహారాలపై దృష్టి సారించి ప్రోత్సహించాలన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భూమా రెడ్డికి సన్మానం

**ఖానాపూర్ రూరల్ ,నవంబర్ 16 సూర్య మేజర్ న్యూస్**



ఎస్టీ సెల్ చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోము భూరెడ్డి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారాణ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారెడ్డి సాల్వాతో ఘనంగా సన్మానించారు.

## స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### -ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలో మంచిర్యాల జిల్లాలోని డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు



ఐబి చౌరస్తా నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి,బెల్లంపల్లి చౌరస్తా వద్ద మానవహారంగా ఏర్పడి స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాలు మాట్లాడుతూ ప్రభుత్వం దాదాపు మూడు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో పెట్టడం వలన అధ్యాపకులకు జీతాలు,భవనాల అద్దె, ఇతరత్రా నిర్వహణ ఖర్చులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని,ఈ పరిస్థితుల్లో కొత్తగా ఏర్పడిన ఈ ప్రభుత్వాన్ని మేము అనేకసార్లు కలిసి మా ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లామని,అయినప్పటికిని ఈ ప్రభుత్వం ఎలాంటి స్పష్టత గానీ,హామీ గాని ఇవ్వలేదు.ఈ పరిస్థితుల్లో విధిలేక కళాశాలలు నిర్వహించలేని స్థితిలో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో డిగ్రీ,పీజీ కళాశాలల నిరవధిక బంద్ ను కొనసాగిస్తున్నామని,అందులో భాగంగా బుధవారం విద్యార్థులతో ర్యాలీ,మానవహారం నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు.ప్రభుత్వం స్పందించి మా ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**ఇచ్చోడ అక్టోబర్ 16 సూర్య మేజర్ న్యూస్,**

పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ముఖరా కే గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణంగా ఇచ్చోడ బంద్

**ఇచ్చోడ అక్టోబర్ 15 సూర్య మేజర్ న్యూస్**

మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నరసింహానందను శిక్షించాలని జాయింట్ ముస్లిం కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఇచ్చోడ బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుండి దుకాణాలు బంద్ ఉండడంతో



మార్కెట్ బోసిపోయింది. ఎలాంటి ఆవంచనియా సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బంధవస్తు నిర్వహించారు. అనంతరం జాయింట్ ముస్లిం కమిటీ సభ్యులు మాట్లాడుతూ హిందూ ముస్లింలు అందరూ ఐక్యతగా ఉంటుంటే ఓర్వలేక కొన్ని దుష్టశక్తులు కావాలనే ఉద్దేశపూర్వకంగా దేశంలో అశాంతిని నెల కోల్పే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నరసింహానంద ను కఠినంగా శిక్షించాలన్నారు.

## గాలి కుంట వ్యాధి సోకకుండా టీకాలు



**తిర్యాణి , సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని గోయగాం,రాంబాయిగూడ గ్రామలలో ఆవులకు మరియు గేదెలకు బుధవారం రోజున పశువు వైద్యాధికారి సాగర్ ఆధ్వర్యంలో గాలి కుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు. 421 పశువులకు టికాలు వేయడం జరిగిందని వైద్యాధికారి సాగర్ తెలిపారు. కార్యక్రమములో సురేష్, మనోహర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్లో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్లో భాగంగా బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖానాపూర్ నియోజకవర్గం లోని పెంబి మండలంలో కొత్తగా 3 పోలింగ్ స్టేషన్ ల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు. అందులోభాగంగా రాంనగర్ మండల పరిషత్ పాఠశాల, బూరుగుపల్లి మండల పరిషత్ పాఠశాల, వాస్పల్లి మండల పరిషత్ పాఠశాలలు ఉన్నాయన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, బి జె పి జిల్లా కార్యదర్శి కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాజుల రవి కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సయ్యద్ హైదర్,వై ఎస్ ఆర్ సి పి పార్టీ నాయకులు నరేష్ పాల్గొన్నారు.



సూర్య

[redacted] అక్టోబర్ 2024

## పత్తి కొనుగోళ్లకు
# పకడ్బందీ చర్యలు చేపట్టాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ,అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం పత్తి కొనుగోళ్ల పై సంబంధిత శాఖల అధికారులు, రైతులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోళ్లను ప్రారంభించనున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 1 లక్ష 47 వేల ఎకరాలలో పత్తి పంట సాగు చేయగా సుమారుగా 10 లక్షల క్వింటాల్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పత్తి కొనుగోల్ల ప్రారంభానికి ముందే జిన్నింగ్ మిల్లులలో అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. సిసిఐ ద్వారా పత్తి పంటకు కనీస మద్దతు ధర 7521/- రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు తాము పండించిన పత్తిని 8 శాతం తేమ మించకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతు పండించిన పత్తి పంటకు కచ్చితంగా ఆధార్ నెంబరు కలిగి ఉన్నట్లు రుజువు సమర్పించాలన్నారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 7 అంతరాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి పత్తి మిల్లులలో ముందస్తు తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరుగకుండా అగ్ని మాపక శాఖ తనిఖీలు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు.అనంతరం వరి ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.వరి ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 272 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దొడ్డు, సన్నరకం ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 20 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, గన్ని బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు.ఈనెల 25 వరకు కొనుగోలు కేంద్రాలన్నింటినీ ప్రారంభించాలని ఆదేశించారు.అంతకుముందు మార్కెటింగ్ శాఖ కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులు, ట్రేడర్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ ఏడి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, సి సి ఐ ప్రతినిధులు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, ట్రేడర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి అడ్వకేట్ జగన్ మోహన్
### - బీఎస్పీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ

**నిర్మల్ అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ వరంగల్ నగరం లోని దేశాయిపేట ప్రధాన కూడలిలో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు దసరా పండుగ రోజు రాత్రి ధ్వంసం చేయడం దారుణమని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతులు అంటరానితనం అసమానతలు రూపుమాపాలని



అందరికీ విద్యా అందాలని జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు.విద్య లేనందున జ్ఞానం లేకుండా,నైతికత లేకుండా పోయిందని నైతికత లేనందు వల్ల ఐకమత్యం లేకుండా పోయిందని ఐక్యమత్యం లేనందున శక్తిలేదని శక్తి లేనందు వల్లే శూద్రుడు అణచివేతకు గురయ్యారని, విద్యా లేక పోవడం వలన అసమానతలు జరిగాయని జ్యోతిరావు పూలే ఆనాడే అన్నారని అన్నారు.అంతటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని జగన్ మోహన్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

## 5 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రోటీన్ లోపాలు ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి
### - డాక్టర్ కె శివకుమార్

**కడెం,అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్,**

పోషకాహారం లోపం వలన 5 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రోటీన్,క్యాలరీస్ లోపాలు ఉండకుండ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కడెం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కే. శివకుమార్,ఆర్బిఎస్కే డాక్టర్ నాగరాజు పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం కడెం మండలంలోని మాసాయిపేట్,నర్సాపూర్ గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాల్లో 5 సంవత్సరాల లోపు పిల్లలకు వైద్య శిబిరాలు నిర్వహించి 62 మంది పిల్లలను పరీక్షించి సివిఆర్ అక్యూట్ మాల్న్యూట్రీషన్,మాడ్రేట్ ఆ క్యూట్ మాల్ న్యూట్రిషన్ పట్ల పిల్లల తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించారు. పోషకాహారం లోపం వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వేణుగోపాల్,రేణుక,భూమయ్య,నిహారిక,కృష్ణవేణి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి పేద విద్యార్థులకు సహాయం

**శ్రీరాంపూర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ విభాగాధిపతి అరవిందరావు ఆధ్వర్యంలో బుధవారం పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి, సింగరేణి ఉన్నత పాఠశాలలో చదువుతున్న సింగరేణి పేద విద్యార్థిని, విద్యార్థులకు తమ వంతు సహాయంగా 10,000 రూపాయల విలువ గల పుస్తకములు ఎగ్జామ్స్ పాడ్ బయోమెట్రిక్ బాక్సులు పెన్నులు పెన్సిల్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మాట్లాడుతూ, పర్సనల్ విభాగ అధికారులు ఈ సేవా కార్యక్రమానికి, ముందుకు



రావడం, అభినందించదగిన విషయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు ముందు కూడా, చేయాలని వీరిని ఆదర్శంగా తీసుకొని, శ్రీరాంపూర్ ఏరియాలో ఇతర విభాగాల గనులు, ఉద్యోగులు, అధికారులు, తమ వంతు సహాయం పేదవారికి చేయాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా వెంటనే స్పందించి వారికి 5000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ, పర్సనల్ విభాగ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో
## నాణ్యమైన విద్యను అందించాలి
### ...మండల విద్యాధికారి షేక్ హుస్సేన్

**కడెం,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కడెం మండల విద్యాధికారి షేక్ హుస్సేన్ అన్నారు. బుదవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో



రాష్ట్ర ప్రభుత్వం 2024 డీఎస్సీలో కడెం మండలానికి నియామకమైన 27 మంది నూతన టీచర్లకు కడెం ఎంఈఓ కార్యాలయంలో ఆయ ఆ టీచర్ల నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న నూతన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలకు వెళ్లి టీచర్లుగా బాధ్యతలు స్వీకరించి విద్యాబోధన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మొత్తం కడెం మండలంలో 58 వేకెన్సీలకు ప్రస్తుతం 27 మంది నియామకమయ్యారని పూర్తిస్థాయిలో నియమించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి హాజరైన లంబాడి ఐక్యవేదిక జిల్లా లైవ్ అధ్యక్షులు మహేందర్ జాదవ్

**నేరడిగొండ, అక్టోబర్16,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రానికి చెందిన గాజుల సాయికుమార్ గౌతమిల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన జిల్లా గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు మహేందర్ జాదవ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా గిరిజన లంబాడ నాయకులు ఉన్నారు



# జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేద్దాం

### - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)







**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ క్రమంలో జిల్లాలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యచరణ రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని గుండి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను అప్గ్రేడ్ చేస్తూ ఏర్పాటు చేసిన తరగతులను ప్రారంభించడం జరిగిందని, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గుండి గ్రామంలో వంతెన అభివృద్ధి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార అంశాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో 2 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బి.హెచ్.ఈ.ఎల్. సహకారంతో ఏర్పాటు చేసిన సంచార సైన్స్ ప్రయోగశాల వాహనాన్ని ప్రారంభించడం జరిగిందని, కొమురం భీం అడ ప్రాజెక్టులో చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని, 27 లక్షల రూపాయల నిధులతో బోర్డు, 70 లక్షల నిధులతో హరిత రెస్టారెంట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వట్టి వాగు ప్రాజెక్టులో ప్రజలు, రైతుల అభిప్రాయం మేరకు సింగరేణి సంస్థతో చర్చించి ప్రాజెక్టును కాపాడుకుంటూ పంట సాగుకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని, వైద్య సేవలు అందించేందుకు వైద్యుల నియామక ప్రక్రియ పై తగు చర్యలు తీసుకుంటామని, వెనుకబడిన ప్రాంతాలు, ఏజెన్సీ, ఆదివాసి ప్రాంతాలలో మానవతా దృక్పథంతో పని చేయాలని, ఈ ప్రాంతాలలో పనిచేసిన వారిని ఆదివాసి, గిరిజనులు గుండెల్లో చిరస్థాయిగా నిలుపుకుంటారని అన్నారు. మారుమూల ప్రాంతాలలో సైతం మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అడ ప్రాజెక్టును పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి జిల్లాకు అదనపు ఆదాయాన్ని సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని, జోడేఘాట్, మార్లవాయి, ఆసిఫాబాద్ లోని బుద్ధ విహార్ ఇతర పర్యాటక ప్రాంతాల అభివృద్ధి దిశగా చూసి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కుబీర్ చిన్నారికి

## నాట్య మయూరి అవార్డు

**కుబీర్,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**


నిర్మల్ జిల్లా కుబీర్ గ్రామానికి చెందిన సాప శిల్ప లత - పండరి దంపతుల కుమార్తె అయిన సాప ధరణి శ్రీ హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా నవరాత్రి నృత్య మహోత్సవంలో అద్భుత ప్రదర్శనను కనబరిచి నాట్య మయూరి అవార్డును దక్కించుకుంది. ఈ అవార్డును నాట్యకళ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ ఏకలవ్య - వీరేష్ యాదవ్,సినీ నటుడు,సినీ ఆర్టిస్ట్ బాపనపల్లి వెంకట స్వామి చేతుల మీదుగా అందుకుంది. ధరణి శ్రీ తల్లిదండ్రులు చిన్నప్పటి నుండే నాట్యం పైన ఆసక్తి ఉండడం గమనించి ప్రోత్సహించడం జరిగింది. అలాగే ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ మహతి కళాక్షేత్రం నందు అద్భుత ప్రదర్శనను ఇచ్చి బహుమతి దక్కించుకుంది. పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించి రాష్ట్రస్థాయిలో 1వ ర్యాంకును కైవసం చేసుకుంది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 458/470 మార్కులు సాధించి అబ్బురపరిచింది. చదువుతోపాటు నాట్యంలో కూడా అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్న ధరణి శ్రీని కుబీర్ మండల వాసులు అభినందిస్తున్నారు.



### సంస్కార్ పాఠశాల

## విద్యార్థుల వినూత్న ఆలోచన

**భైంసా టౌన్,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**




భైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాల విద్యార్థులు వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టారు. హాజరు పట్టికను బుక్ లో వేసే పాత విధానానికి స్వస్తి పలికి ప్యానెల్ బోర్డుపై అగ్గి పెట్టెలు అమర్చి వాటి పైన విద్యార్థుల యొక్క ఫోటోలను పొందుపరిచి ఆరోజు విద్యార్థి హాజరు అయింది లేనిది అనే విషయాన్ని తెలియజేసే విధంగా అద్భుతంగా తయారుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో విద్యార్థులు తాము కోరుకున్న రంగాలలో అద్భుతంగా రాణిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వినూత్న హాజరు పట్టిక పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు,పలువురు అభినందనలు తెలియజేశారు.

### హైమస్ లైట్స్ ప్రారంభించిన

## ఎంపీపీ తుల శ్రీనివాస్

**బోథ్,19అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



బోథ్ మండలంలోని సోనాల గ్రామంలో ఎంపీపీ నిధుల ద్వారా మంజూరు అయినా హైమస్ లైట్లను అవసరం ఉన్న ప్రదేశంలో అందరి అభిష్టం మేరకు ప్రజల సౌకర్యార్థం ఒకటి హై స్కూల్, మరొకటి బుద్ధా విహార్ లో ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గతంలో కూడా ఎంపీపీ నిధుల ద్వారా 6 హైమస్ లైట్లను మంజూరు చేసి ప్రారంభించారు తన గ్రామం పై అభిమానం ప్రేమతో నిధుల వరదలను పరిస్తూ అభివృద్ధి కోసం అనుక్షణం పాటుపడతనని ఎంపీపీ తెలియచేసారు. త్వరలో సోనాలలో సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్స్‌లు కూడా పూర్తి చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు పాల్గొన్నారు ఉన్న ప్రదేశంలో అందరి అభిష్టం మేరకు ప్రజల సౌకర్యార్థం ఒకటి హై స్కూల్, మరొకటి బుద్ధా విహార్ లో ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

### వరి ధాన్యం కొనుగోలు

## కేంద్రం ప్రారంభం

**లోకేశ్వరం,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



బాసర ట్రిపుల్ ఐటీ

## ఇన్చార్జ్ వీసీగా ప్రొఫెసర్ గోవర్ధన్

నిర్మల్ ప్రతినిధి



**అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జ్ వీసీగా జేఎన్టీయూ ప్రొఫెసర్ గోవర్ధన్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. వీసీ వెంకటరమణను తొలగించాలని ట్రిపుల్ ఐటీ విద్యార్థి సంఘ నాయకులు మొదటి నుంచి శాంతియుత పోరాటాన్ని చేసిన విషయం తెలిసిందే.

## బెల్లంపల్లిలో రూ.14 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**బెల్లంపల్లి రూరల్,అక్టోబర్ 16 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పట్టణంలో రూ.14 లక్షల వ్యయంతో 10, 11, 20, 28వ వార్డులలో అభివృద్ధి పనులకు మున్సిపల్ ఛైర్పర్సన్ శ్వేత, కమిషనర్ శ్రీనివాస్ భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారంతో రానున్న రోజుల్లో ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా, ఎమ్మెల్యే సహకారంతో , బెల్లంపల్లి ఎంతో అభివృద్ధి చెందుతుందని,ప్రతి వార్డులో ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల సిఐగా ప్రమోద్ రావు, శ్రీరాంపూర్ సిఐగా వేణుచందర్

**మంచిర్యాల,16అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



మంచిర్యాల సిఐగా ప్రమోద్ రావును నియమిస్తు బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు.ఇక్కడ సిఐగా పని చేసిన బన్సిలాల్ను మల్టీ జోన్ -1లో రిపోర్టు చేయాల్సినదిగా ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ మేరకు మంచిర్యాల నూతన సిఐగా ప్రమోద్ కుమార్ పదవి బాధ్యతలను చేపట్టారు.శ్రీరాంపూర్ సిఐగా పనిచేసిన దబ్బెట మోహన్ సైతం మల్టీ జోన్-1లో రిపోర్టు చేయాలిని,నూతన సిఐగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో పనిచేసిన డి.వేణు చందర్ను శ్రీరాంపూర్ సిఐగా బదిలీ చేసారు.

వరి ధాన్యం కొనుగోలు

## కేంద్రం ప్రారంభం

**లోకేశ్వరం,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులు ప్రకటనలకే పరిమితమా ...అమలుకు నోచుకునేదెప్పుడో

**భైంసా రూరల్,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**



ఇటీవల కాలంలో బడుగు,బలహీన వర్గాల ప్రజలకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో నామినేటెడ్ పదవులు కేటాయించి నెల రోజులు గడిచినా ఇంతవరకు ప్రభుత్వపరంగా ప్రమాణ స్వీకారనికి నోచుకొకపోవటానికి, కాలయాపన చేయడానికి కారణమేమిటని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి భైంసా పట్టణంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డిమాండు చేశారు. నామినేటెడ్ పదవుల విషయంలో, అగ్ర కులాలవారికి ఒక న్యాయం బలహీన వర్గాలకు ఒక న్యాయమా అని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశ్నించారు.ఇకనైన బీసీ బలహీన వర్గాలకు ప్రకటించిన నామినేటెడ్ పదవులకు వెంటనే నియామక పత్రాలను అందచేసి ప్రమాణ స్వీకారం చేయించాలని లేని ఎడల రానున్న స్థానిక ఎన్నికలల్లో బీసీ బలహీన వర్గాల వారికి జరుగుతున్న వివక్షతను ఎండకడతామని తెలిపారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు

- కేశ్లాపూర్ లో విగ్రహావిష్కరణ

**బెల్లంపల్లి రూరల్,అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ రావు అన్నారు. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రావిష్కరణ చేశారు. అంబేద్కర్ యువజన



సంఘం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బౌద్ధ ధర్మ ఆచారం ప్రకారం పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని , దాని వల్లనే అందరికీ హక్కులు కల్పించ బడ్డాయని అన్నారు. ఆయన ఆశయ సాధనకు బిజెపి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ జడ్ పి టి సి గంగమ్మ, మాజీ ఎంపిపి రాజేశ్వరి, బ్రహ్మయ్య, లక్ష్మణ్, యువ నాయకులు దుర్గం సంఘదీప్, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్దన్, అజ్మీరా శ్రీనివాస్, మేక తిరుపతి, సల్లూరి శంకరయ్య, గ్రామస్తులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విదేశీ విద్యానిధి పథకం కొరకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి

**మంచిర్యాల, 16అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 విద్యా సంవత్సరానికి గాను విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యానిధి పథకం ఉపకార వేతనాల కొరకు ఆన్లైన్లో ఈ-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 29వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని, ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, జిల్లాకు చెందిన అర్హత గల షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అట్టహాసంగా ప్రమాణస్వీకార మహోత్సవం

**నిర్మల్ అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్గా సోమా భూమారెడ్డి, వైస్ చైర్మన్గా ఈటెల శ్రీనివాస్, డైరెక్టర్ లతో



వ్యవసాయశాఖ అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలక మండలి సభ్యులను పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, తదితరులున్నారు.

## నూతన ఉపాధ్యాయుల నియామకం

**బాసర,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

బాసర మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో 5 స్కూల్



అసిస్టెంట్,9 మంది ఎస్జిటి ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేసినట్లు మండల విద్యాధికారి మైసజీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

## సరైన దారి లేక పంట నీళ్ళ పాలు - ఆవేదనలలో రైతన్న

**ముధోల్,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలకేంద్రానికి చెందిన షామొల్ల సాయినాథ్ అనే రైతు సోయా పంట నీళ్ల పాలైంది. బుధవారం కోసిన పంట ఇంటికి తెచ్చే క్రమంలో వాగులో ట్రాక్టర్ బోల్తా పడింది.ఖర్బాల వ్యవసాయ దారి వెంట ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మించి రైతులకు రాకపోకలు సుగుమం చేయాలని అక్కడి వ్యవసాయదారులు ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు మొరపెట్టున్న లాభం లేకుండా పోతోంది.సుమారు 30 సంచుల సోయా నీళ్లలో తడిసిపోయాయని రైతు ఆవేదన చెందుతున్నాడు.చేతికందిన పంట దారి లేక ఇలా నీళ్ల పాలవడం ఇదేం గోసనని రైతులు తమ మొరపెట్టుకుంటున్నారు.ప్రతి ఏటా దారి సరిగా లేక రైతులకు ఇబ్బందులు తప్పడం లేవు.ఆ ఒక్కదారే కాకుండా ముధోల్ మండల కేంద్రంలోని దాదాపు అన్ని దారులు కూడా అధ్వానంగానే ఉన్నాయి.ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యే అన్ని దారులను సరిచేయాలనీ రైతులు వేడుకుంటున్నారు.



